# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం
28.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(క.ఆర్)







## బహిరంగంగా వెళ్తే రహస్యం ఎలా అవుతుంది

మంత్రుల భేటీపై సోషల్ మీడియా

కొన్ని ప్రసార మాధ్యమాల్లో విష ప్రచారం

క్యాబినెట్ అనేది ఒక యూనిట్

పాలనను సమన్వయం చేసుకోవడం మా బాధ్యత

రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల మధ్య జరిగే ప్రతి చర్చకు రాజకీయాలను ఆపాదిస్తూ రహస్య భేటీ అంటూ విష ప్రచారం చేయడం తగదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంత్రుల భేటీపై సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన తీవ్రంగా ఖండించారు.

2లో

## రూపాయి పతనం

ఆకాశానికి వంట నూనె,పప్పులు, ఎరువుల ధరలు



భారీగా దిగుమతి చేసుకుంటున్న వంట నూనెలు,పప్పులు,ఎరువుల ధరలు రూపాయి పతనంతో గణనీయంగా పెరిగాయి.గత ఆరు నెలల్లో వంట నూనె ధరలు 8-12%, పప్పుల ధరలు 6-9%,ఎరువుల ధరలు 10-15% పెరిగాయి.దీనివల్ల ప్రజల రోజువారీ ఆహార ఖర్చు, వ్యవసాయ ఖర్చు పెరిగి,పంటల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్స్ వస్తువుల ధరలు కూడా ముడిసరుకుల దిగుమతి ఖర్చు పెరగడంతో 4-10% వరకు పెరిగాయి.

## కేంద్రం కొత్త విద్యుత్ విధానం

బిల్లులు పెరిగే అవకాశం



కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు షాక్ ఇచ్చేలా కొత్త విద్యుత్ విధానాన్ని తీసుకురావడానికి సిద్ధమవుతోంది. జాతీయ విద్యుత్ విధానం 2026 ముసాయిదా ప్రకారం,ద్రవ్యోల్బణం, ఉత్పత్తి ఖర్చులతో విద్యుత్ ఛార్జీలను అనుసంధానించనున్నారు.దీనివల్ల ప్రతీ ఏడాది లేదా నిర్ణీత వ్యవధిలో విద్యుత్ బిల్లులు పెరిగే అవకాశం ఉంది.రాష్ట్రాల డిస్కంలు సకాలంలో ఛార్జీలను సవరించడంలో విఫలమైతే, విద్యుత్ సంస్థలు నష్టాల నుంచి బయటపడేందుకు ఈ విధానం దోహదపడుతుందని భావిస్తున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు



హైదరాబాద్, జనవరి 27: తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. మంగళవారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లోని ఏసీపీ కార్యాలయానికి చేరుకున్న సంతోష్ రావు.. సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్? కేసుకు సంబంధించి ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించి, వాంగ్మూలం నమోదు చేయనున్నారు సిట్ అధికారులు.సంతోష్ రావుకు ఇప్పటికే 160 సీఆర్పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్?లకు ఇచ్చిన విధంగానే సంతోష్ రావుకూ నోటీసులు పంపింది సిట్ బృందం. ఎస్ఐబీ చీఫ్‌గా ప్రభాకర్ రావు పదవీ విరమణ పొందిన తర్వాత ఇంటెలిజెన్స్ చీఫ్‌గా కొనసాగించడం ఎవరి నిర్ణయం అనే దానిపై సంతోష్ రావును సిట్ విచారించ నున్నట్లు సమాచారం. ప్రభాకర్ రావు ఎస్?ఐబీ చీఫ్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు సిట్ గుర్తించింది.ఫోన్ ట్యాపింగ్ కోసమే రిటైర్డ్ అయిన తరువాత కూడా ఎస్?ఐబీ చీఫ్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రభాకర్ రావును ప్రభుత్వం కొనసాగించినట్లు సిట్ అనుమానిస్తోంది. ఈ బాధ్యతలు అప్పగించడంలో నిర్ణయం, ఆదేశాలు ఎవరిచ్చారనే దానిపై సంతోష్ రావును సిట్ ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్‌లో ఆయన కొన్ని నంబర్లను ఎస్ఐబీకి ఇచ్చి ట్యాప్ చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏ నంబర్ ట్యాప్ చేయాలో సంతోష్ రావు నుంచి ఆదేశాలు అందినట్లు సిట్ ఆధారాలు సేకరించింది.

## కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం లేదు



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

2లో

# బహిరంగంగా వెళ్తే రహస్యం ఎలా అవుతుంది



ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల మధ్య జరిగే ప్రతి చర్చకు రాజకీయాలను ఆపాదిస్తూ రహస్య భేటీ అంటూ విష ప్రచారం చేయడం తగదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంత్రుల భేటీపై సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన తీవ్రంగా ఖండించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే కొందరు కావాలనే పని గట్టుకొని ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో క్యాబినెట్ అనేది ఒక యూనిట్ అని,పాలనాపరమైన అంశాల్లో ఎక్కడా జాప్యం ఏర్పడకుండా ఉండటానికి సీనియర్ మంత్రులుగా తాము చర్చించుకుంటే అందులో తప్పేముందని అది ప్రభుత్వ సమష్టి బాధ్యతని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నివాసంలో భేటీ అయ్యి పాలనాపరమైన అంశాలను చర్చించామని తెలిపారు.లోక్ భవన్ లో ఎట్ హోమ్ కార్యక్రమం ముగిసిన తర్వాత అందరి ముందే తామంతా ఒకే కారులో వెళ్లామని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించామని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఎన్నికల సన్నద్ధత అనేది రాజకీయ పార్టీల ప్రాథమిక బాధ్యత. దీనికి కూడా లేనిపోని రంగులు పూయడం సమంజసం కాదు'' అని అన్నారు. నిర్మాణాత్మకమైన విమర్శలను తాము ఎప్పుడూ స్వాగతిస్తామని,కానీ వ్యక్తిత్వ హననానికి, ఊహాజనిత కథనాలకు పాల్పడితే అది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, రాష్ట్రాభివృద్ధి కోసం భావితరాల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న తమ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయడం ఇకనైనా మానుకొని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల




హైదరాబాద్, జనవరి 27: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి.జనవరి 28వ తేదీ నుంచి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు స్వీకరించనున్నారు. నామినేషన్లు దాఖలు చేయడానికి జనవరి 30 వరకు అవకాశం కల్పించారు. అలాగే 31వ తేదీన నామినేషన్ల స్క్రూటినీ ఉంటుంది. నామినేషన్ల ఉపసంహారణకు ఫిబ్రవరి 3వ తేదీ వరకు అవకాశం ఇచ్చారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్ నిర్వహించి.. 13వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 16వ తేదీన చైర్ పర్సన్స్, మేయర్ల ఎన్నిక ప్రక్రియ చేపడతారు.

రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా.. 8203 పోలింగ్? కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓట్ల కౌంటింగ్ కోసం 136 కౌంటింగ్? కేంద్రాలు ఏర్పాటు చేశారు.

అమల్లోకి ఎన్నికల కోడ్..

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు సైతం ఎక్కడికక్కడ తనిఖీలు ముమ్మరం చేశారు.మున్సిపల్? ఎన్నికల ముఖ్య తేదీల వివరాలు సంక్షిప్తంగా..జనవరి 28 - నామినేషన్ల స్వీకరణ ప్రారంభంజనవరి 30 - నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీజనవరి 31 - నామినేషన్ల స్క్రూటినీఫిబ్రవరి 03 - నామినేషన్ల ఉపసంహారణకు తుది గడువుఫిబ్రవరి 11 - పోలింగ్?ఫిబ్రవరి 12 - అవసరమైన చోట రీపోలింగ్?ఫిబ్రవరి 13 - ఓట్ల లెక్కింపుఫిబ్రవరి 16 - మున్సిపల్ ఛైర్మన్?, వైస్? ఛైర్మన్? ఎన్నిక ఉ కార్పొరేషన్? మేయర్?, డిప్యూటీ మేయర్? ఎన్నికమున్సిపల్ ఎన్నికల్లో సుమారు 53 లక్షల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# అధిక ఫీజులతో దోచుకుంటున్నారు-అంతా దొంగలే: కోమటిరెడ్డి

తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పోరేట్ స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు.నల్లగొండ, జనవరి 27: కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే సదరు స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్గొండ టౌన్?లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తా'..'నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్?లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతా. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్?లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం.



విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం లేదు




వరంగల్: వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలంలేదని రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపలిటి 10 డివిజన్? మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్ సహా మరో 50మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి దయాకర్?రావు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా కేసిఆర్ వైపు చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండ ప్రజలలో విశ్వాసం కోల్పోతుందన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్?ఎస్? పార్టీ వైపు చూస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చి రేండేళ్లు గడిచినప్పటికి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే కేఆర్? నాగరాజు మున్సిపల్? ఎన్నికల ముందు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం విడ్డురంగా ఉందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్పుతారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయి తప్ప కాంగ్రెస్? ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఒక్కటి లేదని ఎం మోహంతో ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గోధుమల మధు, వర్ధన్నపేట మున్సిపల్? ఎన్నికల ఇంచార్జ్ చింతల యాదగిరి, మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపిపి అప్పారావు, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, వార్డుల ఇంచార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురికి కొత్త జీవితం

## పుత్రశోకంలోనూ ఓ తల్లి గొప్ప నిర్ణయం

రోడ్డు ప్రమాదంలో గుంటూరు జిల్లాకు చెందిన అమర్? బాబు బ్రెయిన్ డెడ్ అవయవదానానికి అంగీకరించిన తల్లి కోటేశ్వరిగ్రీన్ ఛానల్ ద్వారా తిరుపతికి గుండె తరలింపు తల్లి నిర్ణయాన్ని అభినందించిన ఎమ్మెల్యే గల్లా మాధవి తీరని పుత్రశోకంలోనూ ఓ తల్లి గొప్ప మనసు చాటుకున్నారు.రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన తన కుమారుడి అవయవాలను దానం చేసి,ఆరుగురి జీవితాల్లో వెలుగులు నింపారు.గుంటూరు జిల్లాలో చోటుచేసుకున్న ఈ సంఘటన మానవత్వానికి నిలువుటద్దంగా నిలిచింది.వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా తెనాలి మండలం పినపాడుకు చెందిన పెరుగు అమర్? బాబు ఈ నెల 24న తాడికొండ మండలం నిడుముక్కలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అతడిని వెంటనే గుంటూరులోని ఆస్టర్? రమేశ్ ఆసుప?త్రికి తరలించారు.అక్క?డ? చికిత్స పొందుతున్న స?మ?యంలో బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ క్రమంలో జీవన్?దాన్? కో ఆర్డినేటర్లు అమర్ తల్లి కోటేశ్వరికి అవయవదానం ప్రాముఖ్యతను వివరించారు.కన్నీటి పర్యంతమైనప్పటికీ ఆమె తన కొడుకు అవయవాలను దానం చేసేందుకు ముందుకొచ్చారు.

# చెన్నూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చేసిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**వాస్తవం చెన్నూర్ ఆర్సి**

మున్సిపాలిటీలోని 14వ వార్డులో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి...చెన్నూరు మున్సిపాలిటీనీ మోడల్ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామి...వివేక్ సార్ కామెంట్స్ మనం 14వ వార్డులో మొన్ననే 95 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేసుకున్నాము ఇంకా ఈ వార్డులో ఇప్పటికీ సుమారు 3 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేసుకున్నాము నేను ఎన్నికల సమయంలో వచ్చినప్పుడు నన్ను ఆదరించారునేను నా సతీమణి ఇక్కడ ప్రచారం చేసామువప్పుడు ఇక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు లేవుగత ప్రభుత్వం లో ఇక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదుకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వార్డులలో అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ పనులు చేస్తున్నాము మన మున్సిపాలిటీలో ఇంకా ఎక్కువ అభివృద్ధి పనులు జరగాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకే పెద్దపీట వేస్తుందిఅర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ లో 10 లక్షల వరకు వైద్యం అందిస్తుందిత్వరలోనే చెన్నూరు లో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం చేసుకుందాము సోమనపల్లి లో 250 కోట్ల రూపాయల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతుంది మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తుంది చెన్నూరు లో యువకులకు మంచి ఉద్యోగాలు రావడానికి ఏ టీ సీ సెంటర్ శంకుస్థాపన చేయడం జరిగిందినేను వచ్చాక సింగరేణిలో 80 శాతం స్థానికులకే ఉద్యోగాలు కల్పించానుజైపూర్ పవర్ ప్లాంట్ లో 850 మెగావాట్ల ప్లాంట్ కు వచ్చే నెలలో శంకుస్థాపన చేసుకోవడం జరుగుతుందిఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం తో మెస్త్రీలు, ఇసుక ట్రాక్టర్ యజమానులకు ఉపాధి కలిగిందిబీ ఆర్ ఎస్ వాళ్ళుబప్పుడే బాగుండే అని అంటున్నారుఅప్పుడు చెన్నూరు లో కాలనీల్లో ఆటోలు కూడా వెళ్లలేని పరిస్థితులు ఉండేదిడబుల్ బెడ్ రూం ఇస్తా అని ఇచ్చిందా అని ప్రశ్నించిన మంత్రి వివేక్ బీ ఆర్ ఎస్ పార్టీ అన్ని ఎన్నికల్లో వరసగా ఓడి పోతుంది అదే ఫ్రస్ట్రేషన్ లో తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారు గత ప్రభుత్వం లో కేవలం ప్రొసీడింగ్స్ కాపీలు పెట్టి ప్రజలను మోసం చేశారు ఖజానా అంతా ఖాళీ చేసి కేవలం కాగితాలకే పరిమితం చేసిన ఘనత గత ప్రభుత్వంది బీ ఆర్ ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలిఆర్ కే 5 సింగరేణి గనినీ తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడడం జరిగింది

# స్థానిక సంస్థలలో పద్మశాలీలు ప్రాతినిధ్యం వహించాలి

**వాస్తవం మోత్కూర్**

పోచం కన్నయ్య తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోత్కూర్ మున్సిపాలిటీ లోని నియోస్పోర్ట్స్ క్లబ్ మంగళవారం రోజున మోత్కూర్ మున్సిపాలిటీలోని పోచం కన్నయ్య అధ్యక్షతనపద్మశాలి కులస్తుల సమావేశం జరిగినది ఇట్టి సమావేశంలో మన పద్మశాలీలు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా ప్రతినిధులుగా పద్మశాలీలు ఎవరైనా పోటీ చేయాలని ఇటి సమావేశంలో నిర్ణయించడం అయినది ఈ సమావేశంలో పద్మశాలీల లో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు బిపద్మశాలి కులస్తులు కుల సంఘాలు చేనేత కార్మికులు మాట్లాడుతూ పద్మశాలీలు చట్టసభలలో స్థానిక సంస్థలలో తప్పనిసరిగా ప్రతినిధులుగా ఉండాలని మన సమస్యలు అనగా పద్మశాలీల సమస్యలు చేనేత కార్మికుల సమస్యలు ప్రస్తావించి వాటిని అమలు చేయించుకోవడానికి చాలా అవసరమని భావించినారు మరియు మన పద్మశాలీల సమస్యలు చేనేత కార్మికుల సమస్యలు మాట్లాడుకోవడానికి చేనేత సహకార సంఘ భవనంలో ఒక హాలు ఇవ్వమని ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం సంఘ పాలకవర్గాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్నాథం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య తెలంగాణ కార్మిక సంఘం అధ్యక్షుడు వనం శాంతి కుమార్ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు ప్రసాద్ మోత్కూర్ మండల పట్టణ సంఘం అధ్యక్షులు మహేశ్వర వెంకటేశ్వర్లు పోచం బిక్షపతి కార్యనిర్వాక అధ్యక్షులు నల్ల యాదగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు కూరపాటి రాములు మోత్కూర్ మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు వంగరి రాములు చేనేత సహకార సంఘం మేనేజర్ వేముల నరసయ్య ప్రధాన కార్యదర్శి పసునూరి యాదగిరి జిల్లా రవీందర్ జల్ది సోమయ్య తాటి లక్ష్మణ్ గుర్రం అంబదాస్ కస్తూరి వీరస్వామి వంగరి యాదగిరి పసునూరు చంద్రయ్య పోచం నరసయ్య మహేశ్వరం నాగరాజు పోచం భాస్కర్ పోచం వెంకన్న గంజి గోవర్ధన్ మసరం కిష్టయ్య తదితర పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల విజయమే లక్ష్యంగా విజయ సంకల్ప సమావేశం




300 మందితో బిజెపిలో చేరిన ఏరేళ్ల శ్రీలత -సుదర్శన్

**వాస్తవం వేములవాడ**

వేములవాడ పట్టణంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలనే లక్ష్యంతో విజయ సంకల్ప సమావేశం మంగళవారం ఘనంగా టౌన్ ప్రెసిడెంట్ రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్ర మంత్రి ఇనుగుల పెద్ది రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ ,జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేములవాడ పట్టణ అభివృద్ధికి పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికలు పార్టీ భవిష్యత్తును నిర్దేశించే కీలక ఎన్నికలని, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ప్రతి వార్డులో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని, పార్టీ శ్రేణులు అంతా ఐక్యంగా, సమన్వయంతో పనిచేస్తే మున్సిపల్ ఎన్నికల్లో విజయాన్ని సాధించడం ఖాయమని నేతలు ధీమా వ్యక్తం చేశారు. డాక్టర్ చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ...,
వేములవాడ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల ఆశీర్వాదంతో మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగురవేస్తామని పేర్కొన్నారు. మాజీ మంత్రి ఏనుగుల పెద్ది రెడ్డి మాట్లాడుతూ, కార్యకర్తలే పార్టీకి బలం అని, ప్రతి ఒక్కరూ ఎన్నికలను సవాలుగా తీసుకుని విజయానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం వేములవాడ టౌన్ 13వ వార్డు కోనాయిపల్లికి చెందిన ఏరేళ్ల శ్రీలత -సుదర్శన్ లు పెద్ది రెడ్డి ,వికాస్, గోపి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ అధికారికంగా చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ,జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, ఎన్నికల కన్వీనర్ లింగంపల్లి శంకర్, జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు సంటి మహేష్, కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, కౌన్సిల్ మెంబర్లు కృష్ణ స్వామి, అల్లాడి రమేష్,సీనియర్ నాయకులు మల్లికార్జున్, నాయకులు, కార్యకర్తలు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయండి



**ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి**

**వాస్తవం : జగదేవపూర్**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో నర్సరీ, ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. పూర్తయిన ఇండ్లను త్వరలోనే ప్రారంభం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించక పోతే వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. నర్సరీలో మొక్కల పెంపకం వేగవంతం చేయాలని, ప్రస్తుతం విత్తనాలు విత్తె పనులను పూర్తి చేసి మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు అవసరమే మొక్కలను పెంచాలని చెప్పారు. ప్రతిరోజు నర్సరీలో మొక్కలకు నీరు పట్టాలని పని వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. హాస్పిటల్, గ్రామపంచాయతీ ఆవరణలో పిచ్చి గడ్డిని తొలగించాలని పారిశుధ్య నిర్మూలన పనులను వేగవంతం చేయాలన్నారు. స్వచ్ఛ తిగుల్ గా మార్చుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రజిత ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ శాఖ ఏఈ విశాఖ ఇన్చార్జి ఎపిఓ సుధాకర్, కార్యదర్శి నరేందర్, ఎఫ్ ఏ పార్వతి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, మాజీ సర్పంచ్ బిక్షపతి, నాయకులు కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వాస్తవం: సిరిసిల్ల**

మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని, వాటిలో ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని మున్సిపల్ కమిషనర్?ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సహాయార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్?ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్ఓసీ కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్శనలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తదితరులు ఉన్నారు.

# ఆ కుర్చీ కోసం..ఏడుగురు..!?

ప్రతిష్టాత్మకంగా బల్దియా ఎన్నికలు
రెండ్రోజుల్లో నోటిఫికేషన్ విడుదల...?
ఎదురు చూస్తున్న ఆశావహులు

**వరంగల్ ప్రతినిధి : వాస్తవం**

కుర్చీ కోసం ఏడుగురు నేతలు పోటీ పడుతున్నట్లు ప్రచారం సాగుతోంది..ఆ కుర్చీపై మా బిడ్డలు మాత్రమే కూర్చోవాలి తప్పా ఇంకెవరూ కూర్చోవడానికి వీల్లేదని ఎవరికి వారు పోటీపడుతున్నట్లు కొందరు నేతలు పార్టీ వర్గాల సమాచారం. ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న బల్దియా ఎన్నికల్లో నలుగురు మహిళలు, ముగ్గురు నేతలు పోటీ పడుతున్నట్లు తెలిసింది. అయితే ఎన్నికల్లో పోటీ చేసేది మాత్రం వారసులే. తమ వారసులను ఎన్నికల బరిలోకి దింపేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. నేతల్లో మాజీ మంత్రి ఒకరికి ప్రజల నుంచి మంచి సంబంధాలు ఉన్నాయి. మాస్ ఫాలోయింగ్ కూడా అధికంగా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఏప్రిల్ నెలతో గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పాలక వర్గం గడువు ముగిసిపోతుందని తెలిసి నగరంలోని ముఖ్య నేతలు మేయర్ కుర్చీపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలిచి నగర ప్రథమ పౌరులైతే నగరాన్ని గుప్పిట్లోకి తీసుకోవచ్చని కలలు కంటున్న వారు లేకపోలేదు.ఈ సందర్భంగా ఖర్చుకు ఏమాత్రం వెనకాడని కొందరు నేతలు ఎన్నికల నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే ముందుగా కార్పొరేటర్ గా గెలవాలి. ఎందుకంటే కార్పొరేటర్ గా గెలిచిన వాళ్లే మేయర్ పదవికి పోటీ చేయడానికి అర్హులు. వాళ్ళు మాత్రమే మేయర్ పదవికి పోటీ చేయాల్సి ఉంటుంది. అంతేకాదు కార్పొరేటర్ల వేసే ఓట్లతోనే మేయర్ గెలుపు ఆధారపడి ఉంటుంది. మెజారిటీ కార్పొరేటర్లు తమ మద్దతుతో ఒక వ్యక్తిని మేయర్ గా ఎన్నుకుంటే సరిపోతుంది. ఇక్కడి వరకు బాగానే ఉంది. ఇదిలావుంటేతమ వారసులు మెజారిటీ ఓట్లతో గెలుపొందాలనే ఉద్దేశ్యంతో అనుకూలమైన డివిజన్ నుంచి ఎన్నికల బరిలోకి దింపాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ప్రజలతో నేరుగా పరిచయం ఉన్న నేతల వారసులకు ప్రజలు ఓట్లేసి గెలిపిస్తారని విశ్వసిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారసులను ఎన్నికల బరిలోకి దింపేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**కథ మొదలయ్యేది ఇక్కడే...!?**

మేయర్ సీటు కైవసం చేసుకోవడం కోసం అభ్యర్థులు పడే ఆరాటం అంతా ఇంతా కాదు. కార్పొరేటర్లను మచ్చిక చేసుకొనేందుకు నానా తంటాలు పడాల్సి వస్తుంది. ఇందుకోసం 'ఎంత-కైనా తెగిస్తుంటారు. నయానో, భయానో, తోపాటు ముఖ్యమైన హామీలు ఇచ్చి సదరు కార్పొరేటర్ ను ప్రలోభాలకు గురిచేస్తారు. ఈ విషయంలో స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేసే అవకాశం కూడా ఉంటుంది. ఇదిలావుంటే ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులు అధిక సంఖ్యలో కార్పొరేటర్లుగా గెలుపొందితే ఆ పార్టీ ప్రముఖులు రంగ ప్రవేశం చేసి మేయర్ అభ్యర్థికి అనుకూలంగా మార్చుకునేందుకు కృషి చేస్తారు. అంతేకాకుండా పార్టీ అధిష్టానం కూడా జోక్యం చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి వర్గం ప్రతిపక్ష పాత్ర పోషించే అవకాశం ఉంటుంది. ఏదిఏమైనా ఈసారి జరగబోయే మునిసిపల్ ఎన్నికల్లో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## ప్రజా సమస్యల కోసం నిరంతరం పని చేస్తా



కన్నెకల్ సర్పంచ్ సర్వాల నాగరాజు

**వాస్తవం: మాడుగులపల్లి :**

నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని కన్నెకల్ గ్రామపంచాయతీలో బొడ్రాయి సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిపోవడంతో నీరు మొత్తం లీకేజీ తో ఏర్పడి రోడ్డు మీదికి వెళ్లడంతో రహదారిపై వెళ్లే ప్రయాణికులు జారి కింద పడుతున్న పరిస్థితి ఉండడంతో ఆ యొక్క సమస్యను గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ సర్వాల నాగరాజు దృష్టికి తీసుకువెళ్లగానే వెంటనే స్పందించి రోడ్డుపై వెళ్ళే వాహనదారులు ఇబ్బందులకు గురి కావద్దని సోమవారం రాత్రి 10 గంటల సమయంలో ఉపసర్పంచ్ గోగుల మౌనిక శ్రీను మరియు గ్రామంలో ఉన్నటువంటి యూత్ తో స్వయంగా సర్పంచ్ పారపట్టి కాలువ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజల కొరకు అందుబాటులో ఎల్లవేళలా ఉంటూ సమస్యను వెంటనే పరిష్కరించడంతో పలువురు అభినందించారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

వచ్చే నెల ఫిబ్రవరి 25 తేదీ నుంచి మార్చి 16 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు ఎస్పీ డి.చంద్రయ్య తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ ....పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు.వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం వెళ్తున్న చిన్నపిల్లల తల్లిదండ్రులకు సూచనలు

జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు

**వాస్తవం జైపూర్ జనవరి 27**

మేడారం సమ్మక్క సారక్క దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరలో చిన్నపిల్లల తల్లిదండ్రులకు తెలియజేయునది ఏమనగా మేడారం బస్టాండ్ సమీపంలో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు చిన్నపిల్లల వివరాలు,,మొబైల్ నెంబరు, తదితర వివరాలు తెలిపి చిన్నపిల్లల చేతికి ట్యాగ్ ను ధరించడం వలన తప్పిపోయిన పిల్లలు త్వరగా తల్లిదండ్రులను చేరుకునేందుకు టెక్నాలజీ ఆధారిత భద్రతా చర్యలు ప్రధానంగా అమలు చేస్తున్నామని తెలంగాణ పోలీసులు ప్రకటించారు.భద్రత టెక్నాలజీని భక్తులు వినియోగించుకునేందుకు సోషల్ మీడియాలో వీడియో క్లిప్ ద్వారా అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టారు.వోడాఫోన్,ఐడియా తో కలిసి జియో ట్యాగ్ ఆధారంగా తప్పిపోయిన వ్యక్తులను కనిపెట్టే ట్రాకింగ్ వ్యవస్థను సిద్ధం చేశామన్నారు.జాతర మార్గాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో పిల్లలు, వృద్ధుల వివరాలను నమోదు చేసుకుని జియో ట్యాగ్లు వేయించుకోవాలన్నారు.వివరాలను తెలుగు, ఆంగ్లం, తమిళం ,హిందీ భాషల్లో నమోదుకు అవకాశం కల్పించామని తెలిపారు.ట్యాగ్ను ధరించిన వారు తప్పిపోతే క్యూఆర్ కోడ్ ఆధారంగా సులభంగా కనిపెట్టవచ్చునన్నారు. జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు.




## పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్



**వాస్తవం, పెద్దపల్లి ఆర్ సీ ;**

మున్సిపల్ సాధారణ ఎన్నికలు - 2026 సందర్భంగా 28-01-2026 బుధవారం నుండి 30-01-2026 వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్ ద్వార నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు.ఎన్నికల నామినేషన్ సందర్భంగా భద్రత దృష్ట్యా పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయన్ని సిఐ. ప్రవీణ్,ఎస్ఐ లక్ష్మణ్ రావు సందర్శించి జాగ్రత్తలపై కమిషనర్ ఆకుల వెంకటేష్ తో చర్చించారు.ఈసందర్భంగా కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ నామినేషన్ వేసే అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయంనకు సాగర్ రోడ్ నుండి రాగలరని మున్సిపల్ కార్యాలయం నుండి 100 మీటర్ల వరకు ఎటువంటి వాహనలకు అనుమతి ఉండదని అలాగే నామినేషన్ వేసే వ్యక్తితో పాటు మరో ఇద్దరికి మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని అన్నారు.రేపు నామినేషన్ స్వీకరించు స్థలం మున్సిపల్ కార్యాలయ గ్రౌండ్ ఫ్లోర్ నందు ,రూం నంబర్ ( 1 ) వార్డ్ 1 నుండి 12 వరకు,రూం నంబర్ వార్డ్ 13 నుండి 24 వరకు,రూం నంబర్ ( 3 ) వార్డ్ 25 నుండి 36 వరకు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు భద్రతపై అవగాహన




**వాస్తవం: చందుర్తి**

చందుర్తి మండల కేంద్రం- మర్రిగడ్డ గ్రామాల మధ్యలో ఎస్ ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, భారీ వాహనం సీట్ బెల్ట్ ధరించాలని, హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలైవ్..అ లైన్ థీమ్ సూచనలతో రోడ్డు ప్రమాదాలను నివారించే ప్రతి ఒక్కరు బాధ్యత వ్యవహరించాలి సూచించారు. మత్తు పదార్థాలకుడ్రగ్ కు దూరంగా వివరించాలని ఎస్ఐ జిల్లెల్ల రమేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో చందుర్తి ఏఎస్ ఐ , పోలీస్ సిబ్బంది, ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**సబితా ఇంద్రారెడ్డి**

**వాస్తవం: రాజేంద్రనగర్**

పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంతో కృషి చేయాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు హైదర్గూడా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా చెట్టి గారి నరేంద్రరావు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం నియామక పత్రాన్ని మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నరేంద్రరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ప్రజా వ్యతిరేక పాలనకు కేరాఫ్ అడ్రస్ గా మారిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని బాధ్యతలు చేపట్టిన నాయకులు కొత్త ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, చిత్తారి, వనం శ్రీరామ్ రెడ్డి, హరినాథ్, రమేష్, కె. నర్సింగ్ రావు, రవీందర్ గౌడ్, అజయ్, హరీష్, సదా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ముందు సిరిసిల్ల

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



**కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వాస్తవం: సిరిసిల్ల**

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్లు వెల్దండి దేవదాస్, దూస వినయ్ ,గౌడరాజు పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్,నాయకులు మండల సత్యం,గోవిందు రవి, ఆడెపు భాస్కర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్?, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డి లు మంగళవారం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చి పార్టీలో చేరడం జరిగింది అన్నారు.. 10 సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు న్యాయం జరగలేదని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమ దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.

# పేదల ఆకాంక్షకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం



**రాజన్న ఆలయ అభివృద్ధిపై సమీక్ష**

**కవిత ఆరోపణలపై కేసీఆర్ కుటుంబం సమాధానాలు చెప్పాలి**

**విలేకరుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వాస్తవం: వేములవాడ**

వేములవాడ భీమేశ్వరాలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామిని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీసిన మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. 121 మున్సిపాలిటీ లు ,10 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి.. అనివార్య కారణాల వల్ల 10 మున్సిపాలిటీ లకు ఎన్నికలు జరగడం లేదు అన్ని మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. మేము నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం.. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నాం..ఇది నిరంతర ప్రక్రియ.. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మేము నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మహిళలకు రాష్ట్రంలో ఉచితంగా ప్రయాణం. రైతాంగానికి రైతు భరోసా,రైతు రుణమాఫీ సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చాం..మా ప్రభుత్వంలో ఉద్యోగాలు జాబ్ క్యాలండర్ ద్వారా వేగంగా భర్తీ చేస్తున్నాం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కేటీఆర్ బాకీ కార్డు పట్టుకొని తిరిగారు.. అయిన ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారు.. వారు ఉప ఎన్నికల్లో,సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కవిత అడుగుతున్న ప్రశ్నలకు కెసిఆర్ , కెటిఆర్, హరీష్ రావు జవాబు చెప్పాలి. కొంత మంది నాయకులకు వేములవాడ ఉందని కూడా జ్ఞపకాలు లేదు.. 12 సంవత్సరాలుగా వేములవాడ కి అమృత్ ఎందుకు తేలేదు.. ఇప్పుడు వేములవాడ కి అమృత్ తీసుకొస్తామని చేస్తున్నారు. వేములవాడ కి అమృత్ ఇవ్వండి స్వాగతిస్తాం..కానీ ఎన్నికల కోసం అమృత్ ఇస్తాం అని అంటే పొరపాటు అవుతుంది. వేములవాడ ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.. ఆలయ అభివృద్ధి మా బాధ్యత. జిల్లాల తొలగింపు ఉండదు.. జిల్లాలు తొలగిస్తామని ఎవరు అనలేదు. సాంకేతికంగా హద్దులు వద్ద ఇబ్బందులు ఉన్నాయి...మా హుస్నాబాద్ బలవంతంగా సిద్దిపేట లో కలిపారు.. దానిని కరీంనగర్ లో కలుపుతాం.ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే

పేదల ఆకాంక్ష లకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుంది..కంటోన్మెంట్ ఉప ఎన్నికలు , జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో మీరు ఇచ్చిన ఆశీర్వాదం మున్సిపల్ ఎన్నికల్లో ఉండాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధార్మిక కార్మిక క్షేత్రం.. గత ప్రభుత్వం పెట్టిన పెండింగ్ 250 కోట్లు మా ప్రభుత్వం చెల్లించింది.. సిరిసిల్ల జిల్లాలో ఉన్న రెండు మున్సిపాలిటీ లు కాంగ్రెస్ పార్టీని గెలిపించండి..కవిత ఆరోపణలపై కేసీఆర్ కుటుంబం సమాధానాలు చెప్పాలి..మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# బీజేపీ పార్టీ ఏడవ వార్డు కౌన్సిలర్

# అభ్యర్థిగా వేల్పుల రమేష్



**వార్డు ప్రజల అభివృద్దే లక్ష్యంగా పోటీకి సిద్ధం**

**వాస్తవం : తిరుమలగిరి.**

తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ కౌన్సిలర్? అభ్యర్థి గా ఏడవ వార్డు నుండి పోటీకి సిద్ధమవుతున్న వేల్పుల రమేష్. గతకొంత కాలంగా అన్నివర్గాల ప్రజలతో మమేకమై అనునిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల్లో బలమైన లీడర్ గా మంచి గుర్తింపు తనది, వార్డు ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు తాను ఏడవ వార్డు నుండి మున్సిపల్ కౌన్సిలర్ గా బీజేపీ పార్టీ తరపున పోటీ చేస్తున్నట్టు తెలిపారు. బీజేపీ పార్టీ తనకు టికెట్ కేటాయించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రజల మద్దతుతో ఖచ్చితంగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేసారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. తాను వార్డు ప్రజల తరపున ఎన్నికల్లో పోటీ చేసి వార్డు సమస్యలు పరిష్కరిస్థానని తెలిపారు. వార్డులోని పెండింగ్ సీసీ రోడ్లు, డ్రైనేజీ లు, పేదలకు ఇండ్లు, పలు అభివృద్ధి పనులకు కృషిచేస్తానని తెలిపారు. పేద ధనిక అనే బేధాబావాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. త్వరలో జరగనున్న తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో ఏడవ వార్డు నుంచి కౌన్సిలర్?గా తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.

# ఆయిల్ పామ్ సాగుపై అవగాహన




**వాస్తవం: కోసరావుపేట**

జిల్లా ఉద్యానశాఖ, వ్యవసాయ, సహకార శాఖల ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ నాటడం పై జిల్లా ఉద్యానశాఖ, వ్యవసాయ మరియు సహకార శాఖల ఆధ్వర్యంలో మంగళవారం కోసరావుపేట మండల కేంద్రంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేముండ్ల మల్లవ్వ, వేముండ్ల ఐలయ్య, పిట్టల అనిత, వేముండ్ల నాగరాజు, పుష్పలత అనే రైతులు పాల్గొని మొత్తం 15 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా అధికారులు రైతులకు ఆయిల్ పామ్ సాగు విధానం, దీర్ఘకాలిక లాభాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి లోకేష్, మండల వ్యవసాయ అధికారి దుర్గ రాజు, విస్తరణ అధికారి రమేష్, ప్రియునిక్, ఏరియా మేనేజర్ ప్రేమసాయి రెడ్డి, ఆఫీసర్ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

# పద్నాల్లవ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా మూల వెంకట్ రెడ్డి



గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**వాస్తవం : తిరుమలగిరి.**

తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో పద్నాల్లవ వార్డు కౌన్సిలర్? అభ్యర్థి గా బీజేపీ పార్టీ తరపున పోటీకి సిద్ధమవుతున్న మూల వెంకట్ రెడ్డి. వార్డు ప్రజల మద్దతుతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేసారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా సేవ చేస్తానని తెలిపారు. తాను పేద కుటుంబం నుండి ప్రజలకు సేవ చేయడానికి రాజకీయం లోకి వచ్చినట్టు తెలిపారు. అధికార ప్రతి పక్ష పార్టీలు ఒకరితో ఒకరు చేతులు కలిపి అభ్యర్థులను పోటీకి దింపుతున్నారని తెలిపారు. బడా నాయకులు ధనం సంపాదించుటకు రాజకీయం లోకి వస్తున్నారని, వాళ్లకు ప్రజా సమస్యలు పట్టవని అటువంటి వాళ్లకు ఓటు వేయొద్దని అన్నారు. వార్డు ప్రజలు అత్యధిక మెజార్టీతో తనని గెలిపిస్తే వార్డులోని పెండింగ్ డ్రైనేజీ, వీధి లైట్లు, వాటర్ పైపు లైన్లు, తదితర అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా బీజేపీ పార్టీ కి సేవ చేసానని తనని నమ్మి ఈసారి పార్టీ టికెట్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎన్నికల్లో డబ్బు ప్రభావంతో ఇతర బడా నాయకులకు ఓటు అనే హక్కును అమ్ముకోవద్దని కోరారు. ఓటు అనేది రాజ్యాంగం మనకిచ్చిన బ్రహ్మాస్త్రం అని అన్నారు.

# బహుజన రాజ్య స్థాపనతోనే అణగారిన వర్గాలకు న్యాయం



జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య
బహుజనుల గోస కరపత్రం ఆవిష్కరణ

**వాస్తవం, పెద్దపల్లి ఆర్ సీ:**

స్వతంత్ర భారతంలో 78 ఏళ్లు గడుస్తున్నా బహుజనుల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని,వారి సమస్యలను ఎలుగెత్తి చాటేందుకే బీఎస్పీ పోరాడుతుందని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు 78 ఏళ్ల బహుజనుల గోస కరపత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ మరియు కార్పొరేషన్ ఎన్నికల కోసం బహుజన్ సమాజ్ పార్టీ సమరోత్సాహంతో సిద్ధంగా ఉందని ప్రకటించారు.జిల్లాలోని అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులను బరిలోకి దించుతున్నామని,ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్,ఇంచార్జ్ పేగ నరేష్,జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్,జిల్లా ఈ.సి.సభ్యులు బొంకురి రమేష్,జిల్లా మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బొంకురి దుర్గయ్య,రామగుండం అధ్యక్షులు జనగామ లింగయ్య,ఇంచార్జ్ జింక ఉదయ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద తదితరులు పాల్గొన్నారు.

# అన్ని హంగులతో ముస్తాబైన అగ్రంపాడు



కొలువుదీరేందుకు సిద్ధమైన వనదేవతలు

**వాస్తవం. రిపోర్టర్:ఆత్మకూరు**

మినీ మేడారం గా ప్రసిద్ధిగాంచినఆత్మకూరు మండలంలోని అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని హంగులతో ముస్తాబు చేశారు. నేడు పూజారులు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు. తల్లుల వన ప్రవేశంతో మొదలైన జాతర మూడు రోజులపాటు భక్తులకు దర్శనమిచ్చి శనివారం తిరిగి వన ప్రవేశం చేస్తారు. భక్తుల కొంగు బంగారం అయినా సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు పలు రాష్ట్రాలు, జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. భక్తుల కు తాగునీరు, స్నాన ఘట్టాలు మరుగుదొడ్లు, విడిది ప్రదేశాలను తలనీలాలు సమర్పించే ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. జాతర పాలకవర్గం భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. జాతరలో లైటింగ్ ,పార్కింగ్, ఏరియాలు, సీఐ సంతోష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పూర్తి చేశారు. తల్లులను కొలిచి మొక్కులు నిలువెత్తు బంగారం కొబ్బరికాయలతో పసుపు కుంకుమలతో శివశక్తుల పూనకాల మధ్యన జాతర పూజారులు అమ్మవార్లను గద్దెకు చేర్చడం జరుగుతుంది. మహా జాతర ఘట్టం నేటితో మొదలైంది.

# దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగ కార్మికులు పాల్గొనాలి



అధికారులకు సమ్మె నోటీసులు అందజేత

**వాస్తవం:మంథని,**

మంథనిలో సిఐటియు ఆధ్వర్యంలో సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ కి,మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సదయ్యకు కార్మికులు మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని 2025 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగ కార్మికులు పాల్గొంటారని అన్నారు.మండల కేంద్రంలో జరిగే ర్యాలీ ప్రదర్శన కార్యక్రమంలో ఉద్యోగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లేష్, చందు, గట్టయ్య అనిల్,రాధమ్మ,రమ పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



**వాస్తవం,దౌల్తాబాద్:**

పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి కనకరాజు అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాల, దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటూ నిరంతరం సాధన చేస్తే ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణులు అవుతారని అన్నారు. విద్యార్థులందరూ పట్టుదలతో కష్టపడి బాగా చదవాలని సూచించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మిషన్ పదవ తరగతి కార్యక్రమాన్ని ప్రకటించారని రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.మండల స్థాయిలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిస్తే రూ, 10,000 నగదు బహుమతి అందజేస్తారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ రాష్ట్రస్థాయి నగదు బహుమతులను సొంతం చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్, బాసిత్,రాజేశ్వర్, యాదగిరి, శ్రీధర్, రమేష్, సాగరిక, సిఆర్పి రాజు తదితరులు పాల్గొన్నారు.